క్లుప్తంగా

దరఖాస్తుల పరిశీలన

ముదిగొండ: బీసీ కులవృత్తి దారులు రూ.1లక్ష ఆర్థికసాయం కోసం చేసుకున్న దరఖాస్తులను అధికారులు మంగళవారం పరిశీలించారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు, ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాషా, ఇంతియాజ్, సిబ్బంది ఉన్నారు.

ఏన్కూరు: మండలంలో బీసీ రుణాలకు 709 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ బయ్యారపు అశోక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారి జాబితా ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు.

రోడ్డు మరమ్మతు చేసుకున్న రైతులు

ఏన్కూరు: మండల పరిధిలోని గార్లఒడ్డులో పొలాలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉండడంతో గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, భూక్యా లాలు రోడ్డుకు తమ సొంత ఖర్చులతో గ్రావెల్ వెయించారు. దీంతో మంగళవారం రైతులు, గ్రామస్తులు శ్రమదానంతో రోడ్డు మరమ్మతు చేసుకున్నారు.

'కేంద్ర' పథకాలను వినియోగించుకోవాలి

చింతకాని: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బీజేపీ యువమోర్చా మండలాధ్యక్షుడు కొండా గోపీ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో మంగళవారం ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రంలో మోదీ తొమ్మిదేళ్ల పాలనలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జన సమీకరణపై చర్చ

సత్తుపల్లిరూరల్: మండలంలోని రామానగరానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సత్తుపల్లిలో ఉడతనేని అప్పారావును మంగళవారం కలిశారు. వచ్చేనెల 2న ఆయన పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ సందర్భంగా అప్పారావును కలిసిన వారు బహిరంగ సభకు జన సమీకరణపై చర్చించారు. ఎంపీటీసీ ఇరపా కృష్ణారావుతో పాటు దార్ల సురేష్, ఒంటెద్దు సాయిలు, నీలాల అప్పన్న, ఎల్లమర్తి సత్యనారాయణ, నేరేటి ఆనందరావు, రవీంద్ర, కూరపాటి మధు, బల్లి కుమార్ పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

ఏన్కూరు: 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎండి.ముజాహిద్ కోరారు. స్థానిక గురుకుల విద్యాలయంలో ఓటుహక్కుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్‌ఐ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, జీపీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

కల్లూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు హెచ్‌ఎం రమేష్ మంగళవారం నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ మేడరాజు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హమాలీ కూలీ రేట్లు పెంపు

తల్లాడ: తల్లాడలో 13 రోజులుగా సమ్మె తలపెట్టిన హమాలీలకు కూలీ రేట్లు పెరిగాయి. మంగళవారం తల్లాడలో హమాలీ ప్రతినిధులు, రైస్ మిల్లు యాజమాన్యం మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ప్రస్తుతం ఉన్న కూలీరేట్లకు అదనంగా 12 శాతం పెంచుతున్నట్లు, పెరిగిన కూలీ రేట్లు వేతన ఒప్పందం రెండు సంవత్సరాలు వర్తిస్తుందని పేర్కొన్నారు. దీంతో సమ్మె విరమిస్తున్నట్లు హమాలీ కార్మిక సంఘం నాయకులు ప్రకటించారు. ఐఎఫ్‌టీయూ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, సీఐటీయూ మండల కార్యదర్శి షేక్ మస్తాన్, రైస్ మిల్లు, హమాలీ ప్రతినిధులుపాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

మధిర: మండల పరిధిలోని మాటూరుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్రధానోపాధ్యాయుడు ఇబ్రహీం యూనిఫాం అందజేశారు. ఉపాధ్యాయులు జంగం వీరయ్య, నాగరాణి పాల్గొన్నారు.

దాడులను ఖండించండి..

సత్తుపల్లిటౌన్: దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండించాలని ఎస్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ అన్నారు. సత్తుపల్లిలోని ఎన్టీఆర్ నగర్ క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలో మంగళవారం ఎస్‌సీసీ నేషనల్ సెక్రటరీ జనరల్‌గా ఎన్నికైన శిల్వియ జయదీప్ నంబూరిని డాక్టర్ మట్టా రాగమయి ఘనంగా సత్కరించారు. పట్టణంలోని పాస్టర్లు శాంతి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసుపాద, వాళ్ల విజయ్‌కుమార్, నిరీక్షణరావు, పింగళి సామేలు, బాలస్వామి, ఆనందరావు, బాబురావు, శ్రీనివాస్, బాబు, ఫలిప్, నిర్మలాదేవి, సత్యానందం పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం

మధిర: పట్టణంలోని సీపీఎస్ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు బస్ సర్వీస్ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు ప్రభు దయాళ్ మాట్లాడుతూ.. పరిసర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఈ సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

అరకొరగానే వసతులు..!

చాలీచాలని పాఠ్యపుస్తకాలు.. జాడలేని నోట్‌బుక్స్

- సా..గుతున్న 'మన ఊరు– మన బడి' పనులు
- ప్రభుత్వ పాఠశాలల్లో అవస్థ పడుతున్న విద్యార్థులు



అసంపూర్తిగా నిలిచిపోయిన మరుగుదొడ్లు

సత్తుపల్లిటౌన్: పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు దాటినా విద్యార్థులు అరకొరవసతులతో అవస్థలు పడుతున్నారు. ఇప్పటికీ పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందలేదు. దీనికి తోడు ఈ ఏడాది నోట్‌పుస్తకాలు సరఫరా చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ వాటి జాడ లేకుండాపోయింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పుస్తకాలు బయట కొనుగోలు చేయాలన్నా ధరలు 30శాతం మేర పెంచటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులకు భారం మారుతోంది.

తరగతుల వారీగా..

ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు. 1, 2 తరగతులకు తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్ పుస్తకాలు, 5, 6, 7వ తరగతులకు తెలుగు, 8వ తరగతికి బయాలజీ, 10వ తరగతికి హిందీ, సోషల్ పుస్తకాలు అందలేదు. దీంతో విద్యార్థులకు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం కాక తికమక పడాల్సి వస్తోంది. మరో పక్క నోట్ పుస్తకాలు కూడా ఇవ్వకపోవడంతో టీచర్లు చెప్పే పాఠాలు రాసుకోలేక, హోం వర్క్ ఎలా చేయాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు.

పూర్తికాని 'మన ఊరు – మన బడి'

ప్రభుత్వం చేపట్టిన మన ఊరు–మన బడి పనులు సత్తుపల్లి డివిజన్‌లో గతేడాది నుంచి సాగుతూనే ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నాటికే పనులన్నీ పూర్తి చేసి అన్ని హంగులతో మౌలిక వసతులు కల్పిస్తామని అధికారులు వెల్లడించారు. సత్తుపల్లి డివిజన్‌లో సత్తుపల్లి మండలంలో 22, వేంసూరు మండలంలో 18, పెనుబల్లి మండలంలో 24, కల్లూరు మండలంలో 23, తల్లాడ మండలంలో 17 చొప్పున పాఠశాలలు మన ఊరు–మనబడికి ఎంపికయ్యాయి. వీటిలో సగానికి పైగా పాఠశాలల్లో అసంపూర్తిగా మిగిలిపోగా మొండిగోడల నడుమ చదువు సాగించాల్సి వస్తోంది.



నీటి సదుపాయం లేని మరుగుదొడ్లు



బాటిళ్లతో నీరు తీసుకెళ్తున్న విద్యార్థినులు

బాలికల పాఠశాలలో అవస్థలు

సత్తుపల్లి జెడ్పీ ఉన్నత ప్రభుత్వ బాలికల పాఠశాలలో 332 మంది విద్యార్థినులు ఉన్నారు. ఈ పాఠశాలలో పనులు ఎక్కడికక్కడే ఏడాది కాలంగా నిలిచిపోయి ఉండటంతో విద్యార్థినులు అవస్థ పడుతున్నారు. మున్సిపల్ నల్లా నీరు రాకపోవటంతో డ్రమ్ములు ఏర్పాటు చేసుకోగా వాటిలో మున్సిపల్ ట్యాంకర్‌తో నింపే నీటిని వినియోగించుకుంటున్నారు. తాగునీటికి కూడా డ్రమ్ముల్లో నుంచే వాడుకోవాల్సి వస్తోంది. మరోపక్క పాఠశాలలోని మరుగుదొడ్లకు పైపులైన్ సదుపాయం లేక బక్కెట్లతో మోసుకెళ్లాల్సి వస్తోందని విద్యార్థినులు వాపోతున్నారు.

నీళ్లు మోసుకెళ్లాల్సిందే..



టాయిలెట్లకు వాటర్‌లైన్ సౌకర్యం లేదు. డ్రమ్ముల్లో నుంచి బకెట్లతో నీళ్లు మోసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోపక్క నోట్‌పుస్తకాలు ఇంకా అందలేదు. దీంతో టీచర్లు చెప్పే పాఠాలు రాసుకోవటానికి ఇబ్బంది అవుతుంది. పుస్తకాలు పూర్తి స్థాయిలో ఇకనైనా అందజేయాలి.

– మయూరి, విద్యార్థిని, సత్తుపల్లి

పుస్తకాలు రాగానే సరఫరా చేస్తాం



ఈ వారంలోనే నోట్‌పుస్తకాలు వస్తాయి. అవి రాగానే పాఠశాలలకు పంపిణీ చేస్తాం. పాఠ్య పుస్తకాలు మొదటి విడతలో వచ్చినవి పాఠశాలలకు పంపించాం. మళ్లీ రెండో విడతలో ప్రభుత్వం సరఫరా చేయగానే విద్యార్థులకు అందిస్తాం. మన ఊరు–మనబడి పనులు వేగంగా సాగేలా పర్యవేక్షిస్తాం.

– బి.రాములు, ఎంఈఓ, సత్తుపల్లి

ఆర్టీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మధిర: మధిర డిపోలో..



సత్తుపల్లిటౌన్: రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఎం రాజ్యలక్ష్మి

మధిర: టీఎస్‌ఆర్టీసీ మధిర డిపో ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డిపోలో నిర్వహించిన రక్తదానం శిబిరం విజయవంతమైంది. ప్రయాణికులకు మరింత చేరువయ్యేందుకు ఒకరి రక్తదానం–ముగ్గురికి ప్రాణదానం అనే పేరుతో చేపట్టిన మెగా రక్తదాన శిబిరాన్ని మధిర డిపో మేనేజర్ ఎస్.దేవదానం ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, వాకర్స్ క్లబ్ వారు పండ్లను, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి వైద్యులు అనిల్ కుమార్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో యూనియన్ బ్యాంక్ సహకారంతో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి మాట్లాడగా అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు, ఏఎంఎఫ్ వెంకటనారాయణ, కిరణ్‌బాబు, సిబ్బంది సూర్య, వీరబాబు, కవిత, మాధవి, స్వరూప, బ్యాంక్ అధికారులు జి.నరేష్, దేవరాజ్, కూసంపూడి మాధుసూదన్ రావు, షేక్ ముజాహిద్దీన్, ఆనంద్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

ఏన్కూరు: గ్రామపంచాయతీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ అశోక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బూదురిగాంధీ, భిక్షమయ్య, అద్దంకి ముత్యాలరావు, గోపయ్య, రాములు, సుక్కు, రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

బోనకల్: మండలంలోని గోవిందాపురం(ఎల్) పాఠశాలలో మంగళవారం మల్లెల సావిత్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 5 వతరగతి నుండి 9 వతరగతి వరకు ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేలు,10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఇద్దరికి రూ.15 వేలు చొప్పున ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణి, ట్రస్ట్ నిర్వాహకుడు లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు..



మధిర: విజేతలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆర్‌బీఐ ఆధ్వర్యంలో మంగళవారం 'ఆలిండియా ఫైనాన్షియల్ లిట్రసీ' అనే అంశంపై మండలస్థాయిలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేసి జూలై 4న నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు వీరు అర్హత సాధించినట్లు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్



చింతకాని: ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఏపీజీవీబీ ప్రొద్దుటూరు బ్రాంచ్ మేనేజర్ అన్వర్‌లాల్



తల్లాడలో ఎస్‌బీఐ మేనేజర్ ఇబ్రహీం..



కారేపల్లి : సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు



బోనకల్: విజేతలకు బహుమతులు అందజేత..

సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా..



ఎమ్మెల్యే సండ్రకు వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంతి ఉద్యోగుల సంఘం బాధ్యులు

సత్తుపల్లి: విశ్రాంత ఉద్యోగుల సమస్యలను గతంలో అసెంబ్లీలో ప్రస్తావించానని, మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. వనమారెడ్డి చెంచిరెడ్డి, కేశవరెడ్డి, బద్రుద్దీన్, అద్దంకి వెంకటరత్నం, బాబు, బి.మధుసూదన్ రాజు, దాసు, వెంకటాచార్యులు, సాంబశివ రెడ్డి, ప్రకాశరావు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల సందర్శన



పాఠశాలను పరిశీలిస్తున్న జడ్జి జావేద్ పాషా

ఏన్కూరు: మండల పరిధిలోని మూలపోచారం ఆశ్రమపాఠశాలను ఖమ్మం సివిల్ జడ్జి ఎండి అబ్దుల్ జావేద్ పాషా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలోని మౌళిక వసతులను, విద్యార్థుల, ఉపాధ్యాయుల వివరాలను పరిశీలించారు.

ప్రజల కోసమే జీవించిన ప్రకాశ్‌రావు

బోనకల్: పేద ప్రజల సమస్యల పరిష్కారానికి చివరి వరకు పాటుపడిన తూమ ప్రకాశ్‌రావు సేవలు మరువలేనివని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. మండలంలోని రాయన్నపేటలో సీపీఐ సీనియర్ నాయకుడు తూము ప్రకాశరావు వర్ధంతి సభ మంగళవారం ఏర్పాటుచేయగా ఆయన స్మారక స్థూపం, విగ్రహం వద్ద నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు తోట రామాంజనేయులు, బెజవాడ రవి, తూము రోషన్ కుమార్, బత్తినేని నాగప్రసాద్, ప్రకాశ్‌రావు భార్య సుశీల పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని రైతువేదికలో సోమవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వీరబాబు సీపీఆర్‌పై ఐసీడీఎస్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీపీ దేవరకొండ శిరీష, ఏసీడీపీఓ కృష్ణశ్రీ, హెచ్‌ఈఓ సదాశివరావు, డాక్టర్ వీరబాబు, సూపర్‌వైజర్లు జె.వెంకటేశ్వరావు, రమణ, సరిత, హెల్త్ అసిస్టెంట్లు సాయిరెడ్డి, సుధాకర్, అశోక్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ఏన్కూరు: తనిఖీ చేస్తున్న ఏడీఏ బాబురావు



తల్లాడ: విత్తన దుకాణాలను పరిశీలిస్తున్న టాస్క్ ఫోర్స్, వ్యవసాయ శాఖ సిబ్బంది

ఏన్కూరు: నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ బాబురావు తెలిపారు. మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాకు రిజిస్టర్లు, ఎమ్మార్పీ ధరల పట్టిక, స్టాకును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే వారికి బిల్లులు ఇవ్వాలన్నారు. వ్యవసాయాధికారి నర్సింహారావు పాల్గొన్నారు.

కచ్చితంగా బిల్లులు ఇవ్వాలి..

తల్లాడ: తల్లాడలోని పలు విత్తన దుకాణాలను మంగళవారం టాస్క్ ఫోర్స్ బృందం వ్యవసాయ శాఖ సిబ్బందితో కలిసి పరిశీలించారు. టాస్క్‌ఫోర్స్ ఏఎస్సై జయబాబు, సీడ్ టాస్క్‌ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ జనార్ధన్ ఆధ్వర్యంలో దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు విత్తన దుకాణాదారులు రైతులకు కచ్చితంగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఈ తనిఖీలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు జెడ్పీ చైర్మన్ శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కమల్‌రాజ్

బోనకల్: మండలంలోని తూటి కుంట్లలో, లక్ష్మీపురం, ముష్టికుంట్ల గ్రామాల్లో ఎస్‌డీఎఫ్ నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పలు పార్టీలకు చెందిన వారు కమల్‌రాజ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, సర్పంచ్ షేక్ బీజానీబీ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, బాణోత్ కొండా, తన్నీరు రవి, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి..

మండలంలోని పలు పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు వినతి పత్రం ఇచ్చారు. సంఘం నాయకులు తేనె వెంకటేశ్వర్లు, తమ్మారపు వెంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం, సురభి వెంకన్న డివిజన్ నాయకులు రేగళ్ల శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, పారా శ్రీనివాసరావు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం



మాట్లాడుతున్న సంభాని చంద్రశేఖర్

కల్లూరురూరల్: రాష్ట్రంలో పేదల సంక్షేమం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమవుతుందని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. నియోజకవర్గంలో హథ్ సే హాథ్ జోడో కార్యక్రమం చేపట్టి 60 రోజులవుతున్న సందర్భంగా మండలంలోని కొర్లగూడెంలో కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి పార్టీ డిక్లరేషన్‌ను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు వీరభద్రం, బైరెడ్డి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొండూరు కిరణ్‌కుమార్, పార్టీ కల్లూరు, సత్తుపల్లి, వేంసూరు, తల్లాడ మండలాల అధ్యక్షులు పెద్దబోయిన దుర్గాప్రసాద్, శివవేణు, చంద్రశేఖర్‌రెడ్డి, కాపా సుధాకర్, నాయకులు సాల్మన్‌రాజు, రామిశెట్టి మనోహర్, బైరెడ్డి నరసింహారెడ్డి, పోతురాజు నరేంద్ర, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, దగ్గుల రఘుపతిరెడ్డి, తోట జనార్ధన్, లక్ష్మణరావు, కృష్ణారెడ్డి, చుక్కా తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి



వైరా: ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వైరా: సీఎల్‌పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు కోరారు. ఈ మేరకు వైరాలోని పలు వార్డుల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకులు పొదిల హరినాథ్, గంగారావు, నగేష్, వల్లపు కొండలు, ఆది ఆనందరావు, కిరణ్, వెంకయ్య, కొండయ్య, పండు, హన్మంతరావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పీసీసీ మెంబర్ శీలం ప్రతాపరెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, లక్ష్మణరావు, నాగిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, శ్రీనివాసరావు, వెంకటకృష్ణ, కృష్ణారావు, బోసు, వెంకట్రావు, వెంకటనర్సయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, ఇస్మాయిల్, రాజేష్, రంగారావు, వెంకటనారాయణ, తదితరులున్నారు.

చింతకాని: ఖమ్మంలో జూలై 2న నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ మండల ఇన్‌చార్జ్ కిలారు మనోహర్‌బాబు తెలిపారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి, నాయకులు యల్లంపల్లి సతీష్, బూరుగడ్డ లక్ష్మీనారాయణ, శ్రీను, లకిరెడ్డి బాబురెడ్డి, పానకాల రాంబాబు, పాల్గొన్నారు.

ఆపద సమయంలో ఆదుకోండి

కల్లూరు: రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఆపద సమయాల్లో ఆదుకోవాలని ఎస్సై పి.రఘు కోరారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పెట్రోల్ బంక్, రెస్టారెంట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలన్నారు. ఏఎస్సై పుల్లారావు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమదోపిడీకి గురవుతున్న భోజన కార్మికులు

కల్లూరు: మధ్యాహ్న భోజన కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వారి ఎరిష్కరించాలని కోరుతూ ఆర్‌డీఓ కార్యాలయం ముందు మంగళవారం సీపీఐ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ సీహెచ్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, వెంకటేశ్వరరావు, బుచ్చాలు, దయాకర్, సత్యవతి, సూ రమ్మ, రాధమ్మ, సీతామహాలక్ష్మి, పార్వతి, నాగరాజు, వీరభద్రం, వెంకటేశ్వరరావు, పద్మ, సుశీల పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

వైరారూరల్: మండలంలోని విప్పలమడక సర్పంచ్ తుమ్మల జాన్‌పాపయ్య సతీమణి లిల్లీ పుష్పమ్మ (65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈమేరకు మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, ఎంపీటీసీ బూర్గు సంజీవరావు, సీపీఎం నాయకులు బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు తదితరులు ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

ఆలయంలో అన్నదానం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వేంసూరురోడ్ మెట్టాంజనేయస్వామి ఆలయంలో 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మట్టా ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు కాలినేని కాంతారావు, రవీందర్‌రెడ్డి, గోపి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమ్మక్క, సారలమ్మకు బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెం గ్రామంలో ఇటీవల సమ్మక్క, సారలమ్మ, ఎల్లమ్మ దేవతామూర్తుల విగ్రహాలను గద్దెలపై ప్రతిష్టించారు. మంగళవారం 16రోజుల పండుగ సందర్భంగా అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. అర్చకులు వెదురు నాగిరెడ్డి, మేడారం ఆలయ పూజారులు పూజలు నిర్వహించారు. మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వనప్రవేశం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.